www.prajasakti.com
ప్రజాశక్తి
బుధవారం 14 డిసెంబర్ 2022
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు



టిడ్కో గృహాలకు రుణాలు మంజూరు

కమిషనర్ హరిత

మాట్లాడుతున్న కమిషనర్ హరిత

ప్రజాశక్తి-నెల్లూరు: రాష్ట్ర ప్రభుత్వం పేదలందరికీ గృహాలు పథకంలో భాగంగా నిర్మించిన టిడ్కో గృహాలకు బ్యాంకుల ద్వారా రుణాలు మంజూరు చేయించడంతోపాటు పూర్తి చేసి లబ్ధిదారులకు వాటిని కేటాయించాలని అధికారులను కమిషనర్ హరిత ఆదేశించారు. టిడ్కో గృహాల కేటాయింపు, ప్రగతిపై మెప్మా, నగర పాలక సంస్థ రెవెన్యూ శాఖ అధికారులతో కమిషనర్ కార్యాలయంలో మంగళవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అర్హులైన లబ్ధిదారులతో బ్యాంకు ఖాతాలు తెరిపించి, గృహ రుణాలు వేగవంతంగా మంజూరు చేయించాలని ఆదేశించారు. బ్యాంకుల్లో రుణాలు రిజెక్ట్ అయిన వారి వివరాలు సేకరించి తిరిగి రుణాలు మంజూరు చేసేందుకు కృషి చేయాలని కమిషనర్ సూచించారు. టిడ్కో గృహాలు మంజూరైనప్పటికీ స్వీకరించేందుకు ఆసక్తి చూపని లబ్ధిదారులతో ప్రత్యేకంగా మాట్లాడి గృహాలు కేటాయించేలా చూడాలని సూచించారు. ఇతర ప్రాంతాల్లో తాత్కాలికంగా స్థిరపడిన గృహాల లబ్ధిదారుల సమాచారం అందించి, రిజిస్ట్రేషన్ ప్రక్రియలో పాల్గొనేలా ప్రోత్సహించాలని సూచించారు. టిడ్కో గృహ సముదాయాల్లో మౌలిక సదుపాయాలు కల్పించి త్వరితగతిన లబ్ధిదారులకు అందుబాటులోకి తేవాలని అధికారులను కమిషనర్ సూచించారు. ఈ సమావేశంలో మెప్మా పి.డి రవీంద్ర బాబు, డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, సెక్రటరీ హేమావతి, రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సచివాలయాలకు కొత్త 'బాస్'లు..!

ప్రభుత్వం కొత్త ఆలోచన ○ జిల్లాలో 2,307 మందికి అవకాశం ○ వైసిపి నేత సిఫార్సులు

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సచివాలయాల, గ్రామ వాలంటీర్ల వ్యవస్థను మరింత పటిష్ట పరచడానికి ప్రభుత్వం కసరత్తు చేస్తుంది. ప్రతి సచివాలయ పరిధిలో ముగ్గురు ఇన్‌ఛార్జ్‌లను నియమించనున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను పర్యవేక్షించడం, పార్టీకి బలమైన ఓటర్లు తయారుచేయడం, నేతలకు సంబంధం లేకుండా నేరుగా ప్రజలతో సంబంధాలు పెట్టుకొని, అంతా తామై నడిపే వ్యక్తులను నియమించనున్నారు. ఇందుకోసం వైసిపి అధికారులు సిఫార్సులు చేస్తున్నారు. ఇప్పటికే ఇబ్బందులు పడుతోన్న వైసిపి నేతలు, ఎంఎల్‌ఎలు ఈ నిర్ణయం ఆగ్రహం తెప్పిస్తోంది. సచివాలయ బాస్‌లు పిలబడే వీరు నేరుగా ప్రభుత్వ పెద్దలతో టచ్‌లో ఉండేలా చేస్తున్నారు.

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన సచివాలయ వ్యవస్థను మరింత పటిష్ట పరచనుంది. వైసిపి అధికారంలోకి వచ్చాక సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చింది. పాలన అంతా వీరి ఆధ్వర్యంలో నిర్వహించి, ప్రజలను, వలంటీర్లు, సచివాలయ సిబ్బందికి అనుకూలంగా మలచుకునే వ్యవస్థ తయారు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా పరీక్షలు నిర్వహించి సచివాలయ ఉద్యోగులను నియమించారు. ఉమ్మడి జిల్లాలో 950 గ్రామ సచివాలయాల పరిధిలో సుమారు 10 వేల మంది నియమించారు. ప్రతి సచివాలయానికి 13 మంది సిబ్బందిని ఎంపిక చేశారు. వీరితో పాటు గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి వంద కుటుంబాలకు ఒక వాలంటీరు, పట్టణ ప్రాంతాల్లో 50 కుటుంబాలకు వలంటీరు చొప్పున సుమారు 18 వేల మంది నియమించారు. వలంటీర్లకు నెలకు గౌరవ వేతనం రూ.5 వేలు చొప్పున ఇవ్వగ, సచివాలయ ఉద్యోగులకు తొలుత రూ.15 వేలు జీతం ఇచ్చారు. తరువాత జీతాలు పెంచి ప్రొబిషన్ ప్రకటించారు. సచివాలయ ఉద్యోగులు ప్రభుత్వ ఉద్యోగులుగా స్థిరపడ్డారు. తమకు ఉద్యోగం ఇచ్చి, జీతం పెంచడంతో ఎక్కువ మంది సిబ్బంది అధికారపార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారు. స్థానిక నేతల సిఫార్సులతో ఎంఎల్‌ఎ వీరిని నియమించారు. ప్రస్తుతం ప్రతి గ్రామంలో సచివాలయ సిబ్బంది 13 మంది వలంటీర్లు మరో 20 నుంచి 30 మంది దాదాపు 50 మంది పనిచేస్తున్నారు. ప్రతి నెలా ఒకటో తేది జీతాలు పింఛను అందజేస్తున్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజలను చేరవేయడానికి నేరుగా వలంటీర్లు, సచివాలయ ఉద్యోగులు పనిచేస్తున్నారు. ప్రతి ఇంటితో మంచి పరిచయాలు ఏర్పాటు చేసుకున్నారు. స్థానిక అధికారపార్టీ నేతలకు ఏలాంటి ప్రమేయము లేకుండా నేరుగా సచివాలయ వ్యవస్థ రంగంలో దిగింది. ఎంఎల్‌ఎల ప్రమేయం కూడా పెద్దగా కనిపించడం లేదు. వచ్చే ఏడాది ఎన్నికలు రానుండడంతో ప్రభుత్వం సచివాలయాలపైనే దృష్టి పెట్టింది. వీరి ద్వారానే ఓట్లు సాధించొచ్చని అధికారపార్టీ నేతలు భావిస్తున్నారు.

సచివాలయాలకు 'బాస్'లు..!

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సచివాలయ వ్యవస్థను మరింత బలపరిచి, వచ్చే ఎన్నికల్లో లబ్ధిపొందడానికి అధికారపార్టీ పెద్దలు ప్రయత్నాలు మొదలు పెట్టారు. ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా 769 సచివాలయాలున్నాయి. అందులో 8వేల మంది సిబ్బంది పనిచేస్తున్నారు. వీరు కాకుండా వలంటీర్ల వ్యవస్థ బలంగా ఉంది. సుమారు 18 వేల మంది వరకు ఉన్నారు. వీరందరిని సమన్వయ పరచడానికి ప్రభుత్వం కొత్త ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది. ప్రతి సచివాలయానికి ముగ్గురు ఇన్‌ఛార్జ్‌లను నియమించడానికి సన్నాహాలు సాగుతున్నట్లు తెలుస్తోంది. జిల్లా వ్యాప్తంగా సుమారు 2,307 మంది నియమించనున్నారు. ప్రస్తుతం చాపకింద నీరులా పనులు సాగుతున్నాయి. ఈ సిబ్బంది వద్ద పనిచేయించడం, ఓటర్ల స్థితి గతులు, ప్రభుత్వం ఇచ్చే పథకాలపోటును, ఎన్నికల్లో పార్టీ ఇచ్చే తాయిలాలు వీరి నుంచే చేయించేలా ఒక వ్యవస్థను సిద్ధం చేస్తున్నట్లు ఆపార్టీ వర్గాల ద్వారా తెలుస్తోంది. ఇక్కడ అధికారులతో పెద్దగా పనిలేకుండా నేరుగా రాష్ట్ర రాజధాని కేంద్రంగానే ఈ వ్యవస్థను మానిటరింగ్ చేసేలా చూడనున్నారు. వీరు రిపోర్టు రాష్ట్ర కేంద్రానికి చేర్చేలా చూస్తున్నారు. అందుకు సంబంధించి జీతాలు, విధి విధానాలు తయారు చేస్తున్నారు. ఇప్పటికే సచివాలయానికి ముగ్గురు నియామకం జరుగుతుందని తెలియడంతో అధికారపార్టీ నేతలు సిఫార్సులు సిద్ధం చేస్తున్నారు. అధికారపార్టీ కార్యకర్తలు ఉండేలా చూస్తున్నట్లు తెలుస్తోంది. రానున్న ఎన్నికల దృష్ట్యా పెట్టుకొని ప్రభుత్వం ఈ నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం.

శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలి

ప్రజాశక్తి-నెల్లూరు : విద్యార్థులందరూ శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అరిపెడి సుబ్బారావు పేర్కొన్నారు. మంగళవారం మంగళవారం దర్గామిట్ట సమీపంలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి సైన్స్ ఫేర్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు రోజుల పాటు నిర్వహించనున్న మండల స్థాయి సైన్స్ ఫేర్‌ను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యార్థుల్లో దాగి ఉన్న మేధాసంపత్తిని గుర్తించేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో దోహదం చేస్తాయన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో ఈ సైన్స్‌ఫేర్ కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. మండల పరిధిలోని ఉన్నత పాఠశాలల నుంచి అధిక సంఖ్యలో విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. సుమారుగా 150 ప్రదర్శన శిబిరాలను ఏర్పాటు చేశారు. విద్యార్థులు ఏర్పాటు చేసిన ఈ సైన్స్ ఫేర్ చాలా సందేశాత్మకంగా, సృజనాత్మకంగా ఉందన్నారు. ఈ కార్యక్రమం నిర్వహిస్తున్న ఉపాధ్యాయ బృందాలను ఆయన అభినందించారు. నోడల్ అధికారిగా జయ్య సైన్స్ అధికారి శ్రీనివాసులు, తాతాచార్యులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్‌పి పిఓ ఉషారాణి, విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యా శాఖాధికారుల సూచనలు

ప్రజాశక్తి-నెల్లూరు

ఈనెల 21వ తేదీ వరకు ఎస్ఎఫ్ఎలిటి ప్రాజెక్ట్ లో భాగంగా సెకండ్ ఫేజ్‌లో టీచ్ టూల్ శిక్షణ కార్యక్రమం 5 సెంటర్లలో విద్యాశాఖ నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా రెండో రోజైన మంగళవారం నగరంలోని శిక్షణ కేంద్రాన్ని పాఠశాల విద్య ప్రాంతీయ సంయుక్త సంచాలకులు , ఇన్‌ఛార్జి జిల్లా విద్యాశాఖ అధికారి సుబ్బారావు , సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ ఉషారాణి సందర్శించి శిక్షకులను ఉద్దేశించి ప్రసంగించారు. రిసోర్స్ పర్సన్లుగా జెలికాల్, రాధా రాణి వ్యవహరించారు. కోర్సు డైరెక్టర్లుగా టీవీ రామ్ కుమార్ ,మురళి ధర్ వ్యవహరించారు. ఈ శిక్షణ కార్యక్రమం మొత్తం తొమ్మిది రోజులు నిర్వహిస్తున్నామన్నారు. ఒక్కొక్క సెంటర్‌లో 45 మంది శిక్షకులు శిక్షణకు హాజరయ్యారు.

ఆప్కో స్థలంలో చేనేత పార్కు ఏర్పాటు చేయాలి

15న జౌళి శాఖ కార్యాలయం ఎదుట ధర్నా

ప్రజాశక్తి-నెల్లూరు

ప్రభుత్వం చేనేతపై విధిస్తున్న జిఎస్‌టిని పూర్తిగా రద్దు చేయాలని, నగరంలోని అప్కోస్థలంలో చేనేత పార్కు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ జిల్లా జౌళి శాఖ అధికారి కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం జిల్లా కమిటీ పేర్కొంది. మంగళవారం స్థానిక బాలాజీనగర్‌లోని సిపిఎం కార్యాలయంలో చేనేత జిల్లా కన్వీనర్ కటికాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వైఎస్ఆర్ నేతన్న నేస్తం పథకం ప్రతి చేనేత కార్మిక కుటుంబానికి, చేనేత అనుబంధ వృత్తుల వారి కుటుంబాలకు వర్తింప చేయాలన్నారు. కనీస వేతన చట్టం ప్రస్తుత నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా జిఓ విడుదల చేయాలన్నారు. పట్టు, నూలు ధరలు 2021 నాటి ధరలకు తగ్గించాలన్నారు. (2021 పట్టు ధర కేజీ 3800/-రూ.2022 సంవత్సరానికి పట్టు ధర కేజీ రూ.7వేలకు పెరిగింది. నూలు ధర రూ.1100, 2022 సంవత్సరానికి నూలుధర రూ.2వేలకు పెరిగింది) కేంద్ర ప్రభుత్వం 2017 మార్చి 30న నిలుపుదల చేసిన జీవిత బీమా సౌకర్యాన్ని ఆరోగ్య బీమాను పునరుద్దరించాలన్నారు. వయస్సుతో నిమిత్తం లేకుండా చేయాలన్నారు. ప్రతి చేనేత కార్మికుడికీ అంత్యోదయ కార్డులు అందజేయాలని, తెలంగాణ రాష్ట్రప్రభుత్వ మాదిరి చేనేత కార్మికులకు ఐదు లక్షల రూపాయల స్కీమును ప్రవేశపెట్టాలన్నారు. రాష్ట్రంలో బోగస్ చేనేత సహకార సంఘాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. చేనేత వస్త్రాలపై 20 శాతం రాయితీ కొనసాగించాలని, సహకార సంఘాలకు చెల్లించాల్సిన ఆప్కో బకాయిలు వెంటనే చెల్లించాలన్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు చేనేత వస్త్రాలు పంపిణీ చేయాలన్నారు. టెక్స్‌టైల్ పార్కులు కాకుండాచేనేత పార్కులు ఏర్పాటు చేసి చేనేత రంగాన్ని ప్రోత్సహించాలన్నారు. హెల్త్ కార్డులు పంపిణీ చేయాలని, చేనేత మహిళలకు ప్రసూతి సమయంలో ఉచితంగా ఆర్థిక సహాయం చేయాలన్నారు. ఇలా పలు సమస్యల పరిష్కారం కోరుతూ స్టోన్‌హౌస్‌పేట రేబాలవారి వీధిలోని లైబ్రరీ పక్కనున్న జిల్లా జౌళిశాఖ అధికారి కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమానికి చేనేత కార్మికులు, చేనేత శ్రేయోభిషులు అందరూ పాల్గొని ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.సమావేశంలో నాయకులు సుబ్ర మణ్యం పాల్గొన్నారు.

మాట్లాడుతున్న చేనేత కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ కటికాల

యువతి అదృశ్యంపై ఫిర్యాదు

ప్రజాశక్తి -గుడ్లూరు : మండలంలోని చేవూరు గ్రామానికి చెందిన నక్కల శ్రావణి సాఫ్ట్ వేర్ ఇంజనీర్ కనిపించడం లేదని యువతి తండ్రి నక్కల శ్రీనివాసులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. శ్రావణి చెన్నైలోని ఓ కంపెనీలో సాఫ్ట్ వేర్ గా పని చేస్తుంది. ప్రస్తుతం ఇంటి వద్ద నుంచి పని చేస్తుంది. రెండేళ్ల కిందట వివాహమైన శ్రావణి ప్రస్తుతం గర్భిణి. సోమవారం తెల్లవారు జామున ఇంట్లో నుంచి ఎవరికి చెప్పకుండా వెళ్లిపోయినట్లు బంధువులు తెలిపారు. గ్రామంలో చుట్టుపక్కల బంధువుల ఇళ్ళల్లో శ్రావణి గురించి వాకబు చేసినా ఆచూకీ తెలియకపోవడంతో శ్రావణి తండ్రి శ్రీనివాసులు పోలీస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ ప్రసాద్ రెడ్డి తెలిపారు.

రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌కు ఫిర్యాదు

ప్రజాశక్తి -కందుకూరు : పట్టణంలోని 127 వ పోలింగ్ బూత్ లో శ్రీ సాయి డిగ్రీ కాలేజ్ అడ్రస్ తో 171 ఎంఎల్‌సి ఓట్లు నమోదు చేశారు. ఈ ఓట్ల పై విచారణ జరిపించాలని రాష్ట్ర ఎలక్షన్ కమీషనర్ ముకేశ్ కుమార్ మీనాని టిడిపి నాయకులు కోరారు. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ముకేశ్ కుమార్ మీనాను ఎంఎల్‌సి అశోక్ బాబు, తూర్పు రాయల సీమ పట్ట భద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్ కలిసి ఫిర్యాదు చేశారు. అటువంటి ఓట్లను తొలగించాలని కోరారు.


రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌కు ఫిర్యాదు చేస్తున్న కంచర్ల శ్రీకాంత్

సైన్స్ ఫెయిర్‌కు విద్యార్థులు ఎంపిక

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : మండల స్థాయి సైన్స్ ఫెయిర్‌ఖు విద్యార్థుల ఎంపిక ప్రక్రియ మంగళవారం జరిగింది. స్థానిక జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు సైన్సు ఉపాధ్యాయులు దశరథ రామారావు, ఫణి కుమార్ కో ఆర్డినేటర్లుగా వ్యవహరించారు. జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్. లెక్చరర్లు జడ్జిలుగా వ్యవహరించారు. ఐదుగురు విద్యార్థులను ఎంపిక చేశారు. ఎంపికైన విద్యార్థులు జనవరిలో జరగనున్న జిల్లా స్థాయి పోటీలలో పాల్గొంటారని మండల విద్యాశాఖ అధికారి వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. అయన మాట్లాడుతూ విద్యార్థులు ఉపాధ్యాయులు ఎంతో ఉత్సాహంతో ఈ వేడుకల్లో పాల్గొన్నారన్నారు. సైన్స్

రైతుల కల నెరవేరింది.!

వెంకటాచలం : మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి చొరవతో కామినేని చెరువు రైతుల కల నెరవేరిందని గుడ్లూరు వారి పాలెం, పుంజులూరుపాడు గ్రామానికి చెందిన రైతులు పేర్కొన్నారు. మండలంలోని పుంజులూరుపాడు, గుడ్లూరు వారి పాలెం గ్రామాలకు చెందిన 332 మంది రైతులు ఏళ్ల తరబడి చేసే భూములను సాగు చేసుకుంటున్నారు. సంబంధించిన పట్టా ఆర్‌డిఓ పేరు మీద ఉండేది. అనుభవదారులుగా రైతుల పేర్లు ఉన్నాయి. సిజిఎఫ్ భూములు రద్దు చేయడంతో అప్పటివరకు అనుభవదారులుగా ఉన్న రైతులు పేర్లు తొల గించారు. దీంతో 2018లో టిడిపి ప్రభుత్వ పాలకుల చుట్టూ, అధి.కారుల చుట్టూ తిరిగిన సమస్యకు పరిష్కారం దొరకలేదు. మంత్రి కాకాణి చొరవతో సమస్యకు ప్రస్తుతం పరిష్కారం దొరికింది. దీంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డికి ఆయా గ్రామాల రైతులు కృతజ్ఞతలు తెలిపారు.

పేదలకు దుప్పట్లు పంపిణీ

కందుకూరు : ఎంఎల్ఎ మానుగుంట మహీధర్ రెడ్డి తండ్రి మాజీ శాసనసభ్యులు కీర్తిశేషులు ఆదినారాయణ రెడ్డి 34వ వర్ధంతి సందర్భంగా హైకోర్టు న్యాయవాది మద్దాళి జగదీష్ సహకారంతో విప్పగుంట రోడ్డు, వ్యవసాయ మార్కెట్ పక్కన ఉన్న పేదలకు డిఎస్‌పి కండే శ్రీనివాసులు చేతుల మీదుగా దుప్పట్లు పంపిణీ చేశారు. డీఎస్పీ కండే శ్రీనివాసులు మాట్లాడుతూ పేదలకు ఇటువంటి సహాయ కార్యక్రమాలు చేయడం అభినందనీయమన్నారు. జనార్ధన స్వామి ఆలయ ఛైర్మన్ రావులకొల్లు బ్రహ్మానందం న్యాయవాది ముప్పవరపు కిషోర్ మాట్లాడారు. ప్రకాశం జిల్లా ఆర్యవైశ్య సంఘం మీడియా చైర్మెన్ చక్కా వెంకట కేశవరావు, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ గ్యారా మనోహర్, శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు రవ్వా శ్రీనివాసులు పాల్గొన్నారు.

పంచాయతీల అభివృద్ధికి ప్రణాళికలు

ప్రజాశక్తి -ఉలవపాడు : మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో మంగళవారం పంచాయతీ అభివద్ధి ప్రణాళికలపై' శిక్షణా కార్యక్రమం కొనసాగింది. ఎంపిడిఓ యల్. చెంచమ్మ మాట్లాడుతూ గ్రామాల్లోని అవసరాలను ప్రాధాన్యత క్రమంలో గుర్తిస్తూ పంచా యతీలు సుస్థిరాబివద్ధి లక్ష్యాల సాధనకు కషి చేయాలని సూచించారు. అందరు పంచాయతీ కార్యదర్శులు, ఆత్మకూరు, మన్నేటికోట, భీమ వరం, బద్దిపూడి, క ష్ణాపురం, ఉలవపాడు సర్పంచులు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

ఆశా వర్కర్ల పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి-వలేటివారిపాలెం : మండలంలోని అంకభూపాలపురం సచి వాలయం పరిధిలో ఆశ వర్కర్ పోస్టు ఖాళీగా ఉందని మండల ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి శ్రీనివాసరావు మంగళవారం తెలిపారు. పదో తరగతి పాసై, 45 ఏళ్లలోపు వయసు ఉండి, ఆ గ్రామ కోడలుగా ఉన్నవారు అర్హులని, ఈ నెల 15వ తేదిలోపు దరఖాస్తు చేసు కోవాల్సి ఉంటుందన్నారు. కలవళ్ళ, అయ్య వారి పల్లె, పోలినేనిచెరువు, చుండి, కూనిపాలెం సచివాలయాల పరిధిలోనూ ఆశ వర్కర్ల పోస్టులు ఖాళీగా ఉన్నట్లు, ఆ నివేదికను ఉన్నతాధికారులకు సమర్పించినట్లు తెలిపారు.

సోలార్ పంపుసెట్‌లపై విపిఆర్ ప్రశ్న?

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి : వ్యవసాయ పంపుసెట్లను సోలార్ పంపు సెట్‌లుగా మార్చేందుకు తీసు కున్న..తీసుకోవాల్సిన చర్యలను తెలుపమని ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి పార్లమెంటులో మంగళవారం ప్రశ్నించారు. ఆయన నవంబర్ 2022 వరకు ఎపిలో పిఎం కుసుమ్(ప్రధాన్ మంత్రి కిసాన్ ఊర్జా సురక్ష ఏవం ఉత్థాన్ మహాభియాన్) కింద అందించబడిన సోలార్ పంపుల వివరాలు, జిల్లాల వారీగా ఉన్నాయి. మంత్రిత్వ శాఖ, ఇప్పటికే గ్రిడ్-కనెక్ట్ చేయబడి ఉన్న వ్యవసాయ పంపుల సోలారైజేషన్‌ను అందిస్తుందనే విషయం వాస్తవమేనా అక్టోబర్ 2022 నాటికి రాష్ట్రంలో ఇప్పటివరకు సోలారైజ్ చేయబడిన వ్యవసాయ పంపుల సంఖ్య, 2024 నాటికి కనీసం 50 శాతం వ్యవసాయ పంపు సెట్‌లను సోలార్ పంపు సెట్‌లుగా మార్చేందుకు తీసుకోవాల్సిన చర్యలను తెలుపమని ప్రశ్నించారు. అందుకుగాను స్పందించిన కేంద్రమంత్రి ఆర్.కె. సింగ్, పిఎం కుసుమ్ (ప్రధాన్ మంత్రి కిసాన్ ఊర్జా సురక్ష ఏవం ఉత్థాన్ మహాభియాన్) స్కీమ్ అనేది డిమాండ్ ఆధారిత పథకం. రాష్ట్రాల నుంచి వచ్చిన డిమాండ్ ఆధారంగా స్కీమ్ కింద సామర్థ్యాలు కేటాయింపులు జరుపబడుతాయని చెప్పారు.ఎపి నుంచి డిమాండ్ (ప్రతిపాదన) లేనందున, పిఎం కుసుమ్ స్వతంత్ర సోలార్ పంపుల ఏర్పాటుకు ఎపికి పథకంకాం పోనెంట్- బి ద్వారా ఎటువంటి కేటాయింపులు జరగలేదు. ఇప్పటికే ఉన్న గ్రిడ్ అనుసంధానిత వ్యవసాయ పంపుల సోలారైజేషన్ పిఎం కుసుమ్ పథకం కింద కవర్ చేయబడింది. ఆంధ్రప్రదేశ్ నుంచి వచ్చిన డిమాండ్ ఆధారంగా, ది మినిస్ట్రీ ఆఫ్ న్యూ అండ్ రెన్యూవబుల్ ఎనర్జీ (ఎంఎన్ఆర్ఇ) మార్చి, 2021లో రాష్ట్రానికి పథకం కింద ఇప్పటికే ఉన్న 50వేలు గ్రిడ్ అనుసంధానిత వ్యవసాయ పంపుల సోలారైజేషన్‌ని మంజూరు చేశారు. ఎటువంటి పురోగతి లేకపోవడంతో, ఏప్రిల్, 2022లో మంజూరు ఉపసంహరించబడింది.

పంటల నష్టంపై స్పందించని ప్రభుత్వం : టిడిపి

వివిపాలెంలో దెబ్బతిన్న మినుమును పరిశీలిస్తున్న సోమిరెడ్డి

ప్రజాశక్తి-నెల్లూరు : తుపాన్ కారణంగా రైతులు తీవ్రంగా నష్టపోయారని, పంటపొలాల్లోకి మనిషి లోతు నీరు నిలిచిపోవడంతో పంట కుళ్ళిపోయే పరిస్థితి ఏర్పడిందని కానీ వ్యవసాయ శాఖ మంత్రి గాని స్పందించక పోవడం దారుణమని నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు, రూరల్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి షేక్ అబ్దుల్ అజీజ్ వాపోయారు. మంగళవారం ఆయన రూరల్ మండలం లోని సౌత్ మోపూర్ పాత వెల్లంటి, కొత్త వెల్లంటి గ్రామాల్లో పర్యటించి నీట మునిగిన పంట పొలాలను పరిశీలించారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ తుఫాన్ కారణంగా పంట నష్టపోకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడంలో ప్రభుత్వం పూర్తిస్థాయిలో విఫలమైందన్నారు. అన్నం పెట్టే రైతు రోధించడం రాష్ట్రానికి రాష్ట్ర ప్రజలకు మంచిది కాదని, నష్టపోయిన ప్రతి రైతుకు నష్టపరిహారం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. రైతు కార్యదర్శి సారంగి గున్నయ్య, జలదంకి సుధాకర్ రాజా నాయుడు, మేకల నరేంద్ర, పముజుల ప్రదీప్, సుధాకర్ గౌడ్, ఎర్రయ్యా, శ్రీనివాసులు రెడ్డి, జేవీఆర్, సురేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

రైతులను ఆదుకోవాలి : సోమిరెడ్డి

ప్రజాశక్తి -కందుకూరు : తుపాన్ కారణంగా నష్టపోయిన ప్రతి రైతును ప్రభుత్వం ఆదుకోవాలని టిడిపి పోలిట్ భ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి డిమాండ్ చేశారు. తుపాన్ కారణంగా నష్టపోయిన పంట పొలాలను మంగళవారం కందుకూరు టిడిపి ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు తో కలిసి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పరిశీలించారు. పొగాకు రైతులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఒక్కొక్కరు 20 వేల వంతున రూ.40000 ఇవ్వాలని కోరారు. రైతులకు బ్యాంకులు ఇచ్చిన రుణాలను రీ షెడ్యూల్ చేసి తిరిగి ఇవ్వాలని కోరారు. టిడిపి ఇంటూరి ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరావు మాట్లాడుతూ రైతు ప్రభుత్వం అని చెప్పుకునే జగన్మోహన్ రెడ్డి ఇప్పుడు రైతులకు కలిగిన కష్టాలను తీర్చడానికి పూర్తిస్థాయిలో ఆదుకోవాల్సిన అవసరముందన్నారు. పంటలను పరిశీలించి రైతులతో మాట్లాడిన వారిలో ఒంగోలు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు నూకసాని బాలాజీ, వ

ప్రజాశక్తి-వలేటివారిపాలెం : మాండూస్ తుఫాన్ ప్రభావంతో నష్టపోయిన రైతులను తక్షణమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. మండలంలోని పోకూరు, కూనిపాలెం, నలదలపూరు గ్రామాల్లో సాగవుతున్న మినుము, పొగాకు పంటలను ఆయన స్థానిక పార్టీ నేతలతో కలిసి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా విలేకర్లతో మాట్లాడుతూ ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లోనే సుమారు 1.35 లక్షల ఎకరాల్లో పంట నష్టం జరిగిందని, పెట్టుబడుల రూపేణా రూ.700 కోట్లు మేర నష్టం వాటిల్లిందన్నారు. దిగుబడి పరంగా చూస్తే రూ.1800 కోట్లు రైతులు నష్టపోయినట్లు వివరించారు. కందుకూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ రైతుభరోసా కేంద్రాల్లో రైతులకు న్యాయం జరగడం లేదన్నారు. ఈ-క్రాప్ పద్ధతిన నష్టపరిహారం పంపిణీ చేస్తే, రైతులు తీవ్రంగా నష్టపోతారని అన్నారు. ప్రతి రైతుకు పరిహారం చెల్లించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని పేర్కొన్నారు. ప్రకాశం జిల్లా పార్టీ అధ్యక్షులు నూకసాని బాలాజీ, మాజీ ఎంఎల్ఎ దివి శివరాం, మాజీ ఎఎంసి చైర్మన్ గట్టమనేని చెంచురామయ్య, మండలపార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరశింహం, కూనిపాలెం సర్పంచ్ నవులూరి రాజారమేష్, మాజీ సర్పంచులు గట్టమనేని వెంకటేశ్వర్లు, కంచర్ల ప్రకాశరావు, పార్టీ నాయకులు లక్ష్మీనరశింహం, గట్టమనేని రవీంద్ర, పోకూరి మాల్యాద్రి, శనివారపు మాల్యాద్రి, పరిటాల భాస్కరరావు, బెంజిమెన్, నాగభూషణం, శిఖామణి పాల్గొన్నారు.

ఎన్‌జిఒ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రమాణస్వీకారం చేస్తున్న నూతన కార్యవర్గ సభ్యులు

ప్రజాశక్తి -కందుకూరు : కందుకూరు తాలూకా యూనిట్ ఎన్‌జిఒ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నికలకు నామినేషన్ల కార్యక్రమం మంగళవారం ప్రారంభమైంది. ప్యానెల్‌లోని అన్ని స్థానాలకు ఒకే నామినేషన్ దాఖలు కావడంతో ఆ స్థానాలన్నీ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి కనిగిరి తాలూకా అధ్యక్షులు రమణారెడ్డి ప్రకటించారు. అధ్యక్షులుగా జివివి ప్రసాదరావు, కార్యదర్శిగా ఎస్ సుబ్రహ్మణ్యం, కోశాధికారిగా పి వెంకటేశ్వరరావు, ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే సహ అధ్యక్షులుగా కే సుజాత, ఉపాధ్యక్షులుగా బిఎల్ హరీష్, ఎం రమేష్ ,పిఎస్ఎల్వి ప్రసాద్ రావు, విజయనిర్మల, సంయుక్త కార్యదర్శి తిరుపతిరావు, కేజీబీవీ సూర్యనారాయణ, కేవెల్ నరసింహం, మహిళా సంయుక్త కార్యదర్శిగా వి రజిత ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు. సహాయ ఎన్నికల అధికారిగా నరసింహారావు వ్యవహరించారు. జిల్లా యూనిట్ తరఫున పరిశీలకులుగా ఏడుకొండలు, కోటేశ్వరమ్మ హాజరయ్యారు.

ఎపి కాంగ్రెస్ ఆస్తుల

పరిరక్షణ కమిటీ చైర్మన్‌గా 'చేవూరు'



ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి : ఎపి కాంగ్రెస్ పార్టీ ఆస్తుల పరిరక్షణ కమిటీ చైర్మన్‌గా చేవూరు దేవకుమార్‌రెడ్డి నియామకంపై ఆ పార్టీ శ్రేణుల్లో హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నెల్లూరు జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్నీ నియోజ కవర్గ ఇన్‌ఛార్జిలు, అనుబంధ సంఘాల ఛైర్మన్లు, సభ్యులు, మండల అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు చేవూరు అభిమానులు తదితరులు తమ ప్రియతమ నాయకుడు డిసిసి అధ్యక్షులు చేవూరు.దేవకుమార్ రెడ్డి నివాసానికి చేరు కున్నారు. బాణాసంచా కాల్చి అనంతరం ఆయనకు శాలువాలు కప్పి పుష్ప గుచ్ఛాలతో సన్మానించారు. పదవులకన్నా విలువలు, గొప్పలకన్నా క్రమ శిక్షణ కలిగిన రాజకీయాలతో అందరివాడిగా, నీతినిజాయతీకి నిలువెత్తు నిదర్శనం, అజాతశత్రువైన దేవకుమార్ రెడ్డి ఆదర్శనీయుడని తెలిపారు.

పేదలకు ఆహారం పంపిణీ

ప్రజాశక్తి -కందుకూరు : ఆకలితో ఉన్న వారి ఆకలి తీరుద్దాం వారి కళ్ళల్లో ఆనందాన్ని చూద్దాం అనే నినాదం తో శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో నీలి శెట్టి సుబ్బారావు పుట్టిన రోజు సందర్భంగా విప్పగుంట రోడ్డు వ్యవసాయ మార్కెట్ పక్కన ఉన్న పేదవారికి, తుఫాన్ కారణంగా ఇబ్బంది పడుతున్న వారికి దిశా హెడ్ కానిస్టేబుల్ రాములు చేతులు మీదుగా మంగళవారం ఆహారం పంపిణీ చేశారు. రామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు రవ్వా శ్రీనివాసులు, ఉమ్మడి ప్రకాశం జిల్లా ఆర్యవైశ్య సంఘం మీడియా చైర్మెన్ చక్కా వెంకట కేశవరావు, సొసైటీ సభ్యులు ఇన్నమూరి శ్రీనివాసులు, చీదెర్ల కష్ణ ఉన్నారు.

తరగతి గది పరిశీలకులకు శిక్షణ

ప్రజాశక్తి -కందుకూరు : ఎస్ సిఇఆర్‌టి సమగ్ర శిక్ష వారు సంయుక్తంగా లీడర్ షిప్ ఫర్ ఈక్వీటీ వారి సహకారంతో నిర్వహిస్తున్న తరగతి గది పరిశీలకుల శిక్షణ కార్యక్రమాన్ని మంగళవారం పట్టణంలోని బూడిద పాలెంలోని చైతన్య యూపి స్కూల్లో కందుకూరు ఉప విద్యాశాఖాధికారి వెంకటేశ్వర్లు మంగళవారం ప్రారంభించారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని ఉపయోగించుకొని ప్రతి ఒక్కరూ తమ తమ నైపుణ్యాలను అభివద్ధి చేసుకోవాలన్నారు. కోఆర్డినేటర్ గా స్థానిక ఎంఈఓ వెంకటేశ్వర నాయక్, జాయింట్ కో ఆర్డినేటర్ గా సిఆర్పీ ఎం. వెంకటరమణారెడ్డి లు వ్యవహరించగా రిసోర్స్ పర్సన్లు ఆనందరావు, జాన్, రవికుమార్ లు శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణ ను ఎస్ సి ఈ ఆర్ టి ప్రతినిధి అఖిల్ పరిశీలించారు.

టిడిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి -కందుకూరు : మండలంలోని అనంతసాగరం గ్రామానికి చెందిన ఏడు కుటుంబాల వారు వైసిపిని వీడి మంగళవారం టిడిపిలో చేరారు. టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు క్యాంపు కార్యాలయానికి టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి వచ్చారు. ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సమక్షంలో వారంతా పార్టీలో చేరారు. చంద్రమోహన్ రెడ్డి వారందరికీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షులు నూకసానీ బాలాజీ, కొండపి ఎంఎల్శ్రీ డోలా బాల వీరాంజనేయ స్వామి, పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శులు దివి శివరాం, దామచర్ల సత్య, అనంతసాగరం గ్రామ పార్టీ అధ్యక్షుడు బైరపునేని రమణయ్య, సర్పంచ్ గోగినేని శివరామయ్య, మాజీ సర్పంచ్ బైరపనేని కోటయ్య, బైరపనేని రమణయ్య, బైరపనేని శ్రీనివాసులు పాల్గొన్నారు.

గిరిజనులకు దుప్పట్లు వితరణ

ప్రజాశక్తి-కావలి

కాలేరిగుంట గిరిజన కాలనీలో నివసిస్తున్న నిరుపేదలకు మీకోసం స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు రాయపాటి దిలీప్‌కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం గుప్తదాతల సహకారంతో బిర్యాని, దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంస్థ గౌరవ అధ్యక్షులు కుందుర్తి శ్రీనివాసులు మాట్లాడుతూ ఆకలితో అలమటిస్తున్న పేదలకు కడుపు నింపాలని 'మీకోసం సేవా సంస్థ' ఆధ్వర్యంలో అన్నదానం జరిపించడం చాలా సంతోషమన్నారు. ఈ కాలనీవాసులు అత్యంత దయనీయమైన దుర్భర స్థితిలో ఉన్నారని ఇటువంటి కాలనీలను మీకోసం సంస్థ గుర్తించి పేదవారి కడుపు నింపడం చాల హర్షించదగ్గ విషయమని తెలిపారు. అందుకు మీకోసం స్వచ్ఛంద సేవా సంస్థకి అభినందనలు తెలుపారు. సంస్థ గౌరవ సలహాదారులు యం. మాలకొండారెడ్డి మాట్లాడుతూ ఈ కాలనీవాసులను అన్ని రకాలుగా ఆదుకోవాలన్నారు. ఆడ, మగపిల్లలకు వేరు వేరుగా పాఠశాలలు ఉన్నాయని వాటిల్లో పిల్లలను చేర్పించి వారి భవిష్యత్తుకు బంగారు బాట వెయ్యాలని కాలనీ తల్లీదండ్రులకు హితవు పలికారు. మీకోసం స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు రాయపాటి దిలీప్‌కుమార్ మాట్లాడుతూ ప్రస్తుతం కురుస్తున్న వర్షాల వల్ల ఇక్కడ నివసిస్తున్న నిరుపేద ప్రజలకు ఒక్కపూటైన కడుపు నింపి, అలాగే చలితీవ్రత ఎక్కువగా వున్న కారణంగా పేద వృద్ధులకు దుప్పట్లు పంపి ణీ చేస్తున్నామన్నారు. కాలనీలలో నివసించే కొంత మందికి ఆధార్ కార్డులు లేవని తద్వార రేషన్ కార్డ్స్ రాలేదని అటువంటి వారు సంస్థకి తెలియజేస్తే వారికి ఆధార్ కార్డులను ప్రభుత్వ అధికారులకు, ప్రజాప్రతినిధులకు తెలిపి ఆధార్, రేషన్ కార్డ్స్ ఇప్పించడానికి కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో కోటా రాజశేఖర్ రెడ్డి, ఆవులమంద శ్రీనివాసులు, కత్తి.సందీప్, పి.మురళీకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

1000 మొక్కలు నాటిన 'సంయుక్త'

ప్రజాశక్తి-కావలి : సంయుక్త సేవాసంస్థ ఆధ్వర్యంలో 2022వ సంవత్సరంలో 1000 మొక్కలు నాటి, వాటిని సంరక్షించాలనే నినాదంతో మొదలైన కార్యక్రమంలో భాగంగా మంగళవారం కావలి పట్టణం బాపూజీ నగర్‌లో ఉన్న కమ్యూనిటీ సెంటర్‌లో 45 మొక్కలు నాటారు. ఈ 45 మొక్కలు నాటడంతో మంగళవారంతో 1000 మొక్కలు నాటినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర, సభ్యులు విశ్రాంత ప్రధానోపాధ్యాయులు బుర్లా.రఘు కుమార్ రెడ్డి, శ్రీ మేధ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జి.అశోక్‌బాబు, డైరెక్టర్ ఓ.తిరుపతయ్య, ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ పి.వెంకట సాయి తేజ, సిబ్బంది కె.సుబ్బయ్య, షేక్.హసీనా, విద్యార్థులు పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా బుర్లా రఘు కుమార్ రెడ్డి, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ పివి సాయితేజ మాట్లాడుతూ 2022వ సంవత్సరంలో 1000 మొక్కలు నాటి వాటిని సంరక్షించాలనే నినాదంతో మొదలైన కార్యక్రమంలో భాగంగా నేటికి 1000 మొక్కలు నాటడం అభినందనీయమని పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం సంయుక్త సేవా సంస్థ చేస్తున్న కృషి ఆదర్శంగా ఉందని తెలిపారు. ఈ సందర్భంగా సురేంద్రను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటిన శ్రీ మేధ జూనియర్ కళాశాల విద్యార్థులకు అభినందనలు తెలిపారు. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర మాట్లాడుతూ ఒక్క సంవత్సరంలోనే 1000 మొక్కలు నాటాలనే పట్టుదలతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటితే బాగుంటుందని ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని తెలిపారు. నేటికి 1000 మొక్కలు నాటడం సంతోషంగా ఉందని తెలిపారు. తాను చేస్తున్న ఈ కార్యక్రమానికి నాకు సపోర్ట్ చేసిన సంయుక్త సేవా సంస్థ సభ్యులకు అలాగే గుప్త దాతలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నానని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు మాట్లాడుతూ చిన్న వయసు నుంచి ఇటు వంటి సేవా కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందని తెలిపారు. ఈ అవకాశాన్ని కల్పించిన సంయుక్త సేవాసంస్థ వారికి ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.

వికలాంగులకు ట్రై సైకిళ్లు పంపిణీ

ప్రజాశక్తి-అనంతసాగరం : మండలంలో ప్రత్యేక అవసరాలు కలిగిన నలుగురు పిల్లలను గుర్తించి వారికి ఎంపిపి సంపూర్ణమ్మ మంగళవారం వీల్‌చైర్లు, ట్రై సైకిళ్లను అందజేశారు. కార్యక్రమంలో ఎంపిడిఒ మధుసూదన రావు, ఎంఇఒ బాలకృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య పనులు పరిశీలన



ప్రజాశక్తి-ఉదయగిరి : పట్టణంలో పంచాయతీ కార్యదర్శి ఆర్ నరసయ్య చేపడుతున్న పారిశుద్ధ్య పనులను మంగళవారం ఎంపిడిఒ ఎఎక్కేవలీల్ పరిశీలించారు. స్థానిక బిట్-1 సచివాలయంలో ఆయన ఆకస్మిక తనిఖీ చేసి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీలో జగనన్న స్వచ్ఛ స్పెషల్ శానిటేషన్ పనులన్నీ పూర్తి చేయాలని సూచించారు. రోడ్లపై మురుగునీరు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మండలంలో ఉన్న 17 పంచాయతీల్లో కార్యదర్శులు స్పెషల్ శానిటేషన్ పనులు చేయించాలన్నారు. అనంతరం మండలంలో 177 కొత్త పింఛన్ల ఓ వెరిఫికేషన్ చేశారు. జిల్లా అధికారుల ఆదేశాలతో 177 పింఛన్లు 17వ తేదీలోగా వెరిఫికేషన్ పూర్తి చేయాలని తెలిపారు. అందులో భాగంగా 60 మంది కొత్త పింఛన్ కార్డుల వెరిఫికేషన్ పూర్తి చేశామన్నారు. త్వరితగతిన మిగతావి కూడా పూర్తి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఆర్.నరసయ్య, మండల కోఆర్డినేటర్ గాయం ఇమామ్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామాల్లో శానిటైజేషన్ నిర్వహించాలి

ప్రజాశక్తి-అల్లూరు : మాండూస్ తుపాను కారణంగా కురిసిన భారీ వర్షాలకు ప్రతి గ్రామంలో శానిటైజేషన్ కార్యక్రమాలు చేపట్టాలని ఎంపిడిఒ శ్రీదేవి పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎంపిడిఒ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మంచినీటి ట్యాంకులను క్లోరినేషన్ చేయించాలని, అలాగే గ్రామాల్లో గుంతల్లో నిలిచిన నీటిని తొలగించాలని కోరారు. సచివాలయం పరిధిలో జరిగే అన్ని సర్వేలపై దృష్టి పెట్టాలని కోరారు. ఆయుష్మాన్ భారత్, ఎడ్యుకేషన్, ఎస్‌టి సర్వే తోపాటు రైస్ కార్డ్, ఈ కెవైసి చూసి కోవాలని వివరించారు. ఇఓపిఆర్డీ పెంచలయ్య, కార్యదర్శులు పాల్గొన్నారు.

నేడు మురగల్లలో రివ్యూ సమావేశం

ప్రజాశక్తి ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు శాసనసభ్యులు ఆదేశాల మేరకు బుధవారం ఎంపిడిఒ అధ్యక్షతన కేత వేణుగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వం పై రివ్యూ సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ శ్రీనివాసులు ప్రకటనలో తెలియజేశారు. బుధవారం ఉదయం 11గంటలకు మురగల్ల సచివాలయంలో, మధ్యాహ్నం 3గంటలకు వాశిలి సచివాలయంలో నిర్వహిస్తామన్నారు. మండల స్థాయి అధికారులు పైరివ్యూ సమావేశాలకు తప్పని సరిగా హాజరు కావాలని కోరారు.

నేడు పెన్షనర్లకు ఆటలపోటీలు

ప్రజాశక్తి-కావలి : 17వ తేదీ పెన్షనర్స్ డే సందర్భంగా ఆల్ ఇండియా పెన్షనర్స్ డిసోసియేషన్ పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లకు బుధవారం ఆటలపోటీలు నిర్వహిస్తున్నట్లు కావలి పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఆకుల రమణయ్య ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పట్టణంలోని మినీ స్టేడియం మైదానంలో ఈ ఆటలపోటీలు ఉదయం 9గంటల నుండి జరుగుతాయని వివరించారు. కావున రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లందరూ ఈ పోటీలలో తప్పనిసరిగా పాల్గొని, కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

రోడ్డు నిర్మించండి సారూ..

ప్రజాశక్తి-వరికుంటపాడు : మండలంలోని నార్త్ కొండాయపాలెంలోని ఎస్‌సి కాలనీకి వెళ్లే దారి చాలా అధ్వాన్నంగా ఉందని, శాశ్వత రోడ్డును నిర్మించాలని గ్రామస్తులు వాపోతున్నారు. చిన్న వర్షానికి దారిలో పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి బురదమయం అవుతుందని గ్రామస్తులు లోపల నుండి బయటకు బయటి నుండి లోపలికి వెళ్లలేని పరిస్థితి నెలకొందని ఆందోళన చెందుతున్నారు. ముఖ్యంగా చిన్నపిల్లలు వృద్ధులు విద్యార్థులు ఈ దారి గుండా వెళ్లడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రహదారి విషయమై స్థానిక నేతలు పంచాయతీ అధికారులకు సర్పంచ్ కి మొరపెట్టుకున్నా వారి దగ్గర నుండి ఫలితం శూన్యం. ఎన్నికల సమయంలో హామీలు ఇచ్చే రాజకీయ నాయకులు ఆ తర్వాత మా కాలనీ వైపు కన్నెత్తి కూడా చూడటం లేదని గ్రామస్తులు వాపోతున్నారు. అత్యవసర పరిస్థితుల్లో 108, 104 లాంటి వైద్యానికి సంబంధించిన వాహనాలు లోపలికి రాలేని పరిస్థితి ఉందని వాపోయారు. ఉన్నతాధికారులు స్పందించి ఆలస్యం చేయకుండా తమ కాలనీకి శాశ్వత రోడ్డు సదుపాయం కల్పించాలని వారు కోరుతున్నారు.

హౌసింగ్ డిఇతో ఆర్‌డిఒ సమీక్ష

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు పురపాలక పరిధిలో గృహ నిర్మాణ పురోగతి గురించి ఆత్మకూరు హౌసింగ్ డిఇతో ఆర్‌డిఒ కరుణకుమారి సమీక్షించారు. మంగళవారం జగనన్న ఇళ్ల నిర్మాణం పనులు ఎంతవరకు వచ్చాయని ఆర్‌డిఒ అడగగా డిఇ నటరాజన్ ఆమెకు వివరించారు. రెండు సంవత్సరాల క్రితం నెల్లూరుపాలెం, పమిడిపాడు ప్రాంతాలలో మొత్తం నాలుగు లేఔట్లుగా ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. మొత్తం 1936 ఇల్లు అమలు చేయగా వాటిలో 231 మంది వారి సొంత స్థలాలలో మంజూరయ్యాయని తెలిపారు. మిగిలిన 175 మంది ప్రభుత్వ స్థలాలలో ఇల్లు మంజూరయ్యాయన్నారు. అయితే వాటిని కొన్ని ఇళ్లు ఇద్దరు కాంట్రాక్టర్లు నిర్మాణం చేపడుతున్నారని

మాట్లాడుతున్న ఆర్‌డిఒ కరుణకుమారి

తెలిపారు. మిగిలిన వాటిని లబ్ధిదారులు సొంతంగా నిర్మించుకుంటున్నారన్నారు. ఇప్పటివరకు పూర్తయిన ఇళ్లు 192, స్లాబ్ లెవెల్ 125, రూఫ్ లెవెల్ 159 పేస్మెంట్ లెవెల్ 844 బిలో బేస్మెంట్ లెవెల్ 666 ఇళ్లు పనులు జరుగుతున్నాయని ఆర్‌డిఒకు వివరించారు. లబ్ధిదారులు ప్రభుత్వం రూ.1,80,000 ఇంటి నిర్మాణానికి ఇస్తుందని, అవి సరిపోదు కాబట్టి కొంత డబ్బును సమకూర్చుకొని నిదానంగా అన్ని హంగులతో నిర్మించుకోవాలన్నారు. కాబట్టి డబ్బులు సమకూర్చుకొని నిర్మించుకుంటామని లబ్ధిదారులు చెబుతున్నట్లు వివరించారు. అనంతరం ఆర్‌డిఒ మాట్లాడుతూ లబ్ధిదారులకు ప్రోత్సహించి ఇళ్ల నిర్మాణం సరితగతను పూర్తి చేసే విధంగా చర్యలు చేపట్టాలని డిఇ నటరాజన్‌కు సూచించారు. అలాగే రూరల్ పరిధిలో నుడా పరిధిలో ఆరు మండలాలలో 5800 ఇళ్లు నిర్మాణం ప్రపోజల్ రెండు రోజుల్లో పంపుతామని, అవి వచ్చిన వెంటనే పనులు ప్రారంభిస్తామన్నారు. అలాగే లేఅవుట్లలో చెట్లు ఎక్కువగా మనిషి ఉన్నాయని, వాటిని ఎన్‌ఆర్‌ఇజిఎస్ పనుల ద్వారా తొలగిస్తామని తెలియజేశారు. నిర్మాణాలు వేగవంతం చేయాలని సూచించారు.

ముగిసిన డిపిజిపి శిక్షణ

ప్రజాశక్తి-మర్రిపాడు

మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ పంచాయతీ అభివృద్ధి కొరకు ప్రణాళికలపై శిక్షణా కార్యక్రమం మంగళవారం ముగిసింది. ఈ సందర్భంగా ఎంపిడిఒ నాగమణి మాట్లాడుతూ గ్రామాలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే ప్రణాళికలు తయారు చేసుకొని గ్రామ పంచాయతీల ఆదాయాన్ని పెంచుకోవాలన్నారు. గ్రామాల్లో ప్రజాప్రతినిధులు అధికారులు సమన్వయంతో వ్యవహరించి అభివృద్ధికి సహకరించాలని కోరారు. శిక్షణ కార్యక్రమంలో పాఠశాలలో జరుగుతున్న నాడు-నేడు పనులపై సమీక్ష జరిపారు. ఏపిలగుంట ఎంపిటిసి హజరత్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామ పంచాయతీల అభివృద్ధి కోసం పంచాయతీ సర్పంచులు తయారుచేసిన ప్రణాళికలను ప్రభుత్వానికి పంపి నిధులు మంజూరులో ప్రముఖ పాత్ర వహించాలన్నారు.

పంచాయతీలలో రోడ్లు డ్రెయినేజీలు, వీధిలైట్లు వేయాలన్న సర్పంచ్‌ల దగ్గర నిధులు లేక ఎన్నుకున్న ప్రజలకు సమాధానం చెప్పలేక, గ్రామ పంచాయతీల అభివృద్ధి కుంటుపడుతుందని తెలియజేశారు. కార్యక్రమంలో ప్రత్యేక అధికారి పి.రమణ, ఎన్‌ఆర్‌ఇజిఎస్ ఎపిఒ సునీల్‌కుమార్, వ్యవసాయాధికారి రామ్మోహన్, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్లు, సచివాలయ సిబ్బంది, వైద్య సిబ్బంది అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

కళాకారులకు పెన్షన్లు మంజూరు చేయాలి

ప్రజాశక్తి - ఆత్మకూరు అర్బన్

డప్పు, చర్మ కళాకారులకు పెన్షన్ మంజూరు చేయాలని కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఆత్మకూరు నాగయ్య డిమాండ్ చేశారు. ఆయన ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని దేపూరు గ్రామానికి చెందిన డప్పు కళాకారులు పి.శ్రీరాములు, బి.పెంచలయ్య, కె.దేవదాసులతో కలిసి ఎంపిడిఒకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాగయ్య మాట్లాడుతూ కూడా వృత్తిగా చర్మవృత్తితో చెప్పులు కుట్టుకుంటూ జీవనం చేస్తూ, అలాగే డప్పు వాయిస్తూ జీవనం సాగిచ్చే తమకు డప్పు కళాకారులకు అందించే పెన్షన్ మంజూరు చేయాలని కోరారు. ఏడాది రెండుసార్లు అర్జీ ఇచ్చి ఉన్నామని ఈసారైనా వీరికి పెన్షన్లు మంజూరుకు చర్యలు తీసుకోవాలని నాగయ్య కోరారు. కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ నాయకులు వెంకట్ తదితరులున్నారు.

ఆరోపణలు అవాస్తవం : జెసి

ప్రజాశక్తి-విడవలూరు

మాట్లాడుతున్న జెసి కూర్మానాథ్

మండల పరిధిలోని పార్లపల్లి గ్రామానికి చెందిన పుండ్ల శ్రీనివాసులు కావలి ఆర్‌డిఒ కార్యాలయంలో స్పందన కార్యక్రమంలో ఇచ్చిన అర్జీలో ఎంత మాత్రం వాస్తవం లేదని అధికారుల పరిశీలనలో తేలిందని మంగళవారం పార్లపల్లి సచివాలయంలో జరిగిన ప్రత్యేక గ్రామసభలో జెసి కూర్మానాథ్, తహశీల్దార్ చంద్రశేఖర్ తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తమ కుటుంబానికి కేటాయించిన భూమిని తన తల్లి సాగు చేశారని, ఆమె చనిపోయాక భూమిని రెవెన్యూ శాఖ వేరొకరికి కేటాయించిందని, భూమికి సంబంధించిన అన్ని పత్రాలు తమ పేరుటే ఉన్నాయని, మూడేళ్లుగా రైతు భరోసా పొందుతున్నానని చెప్పిన మాటలు అవాస్తవమని తెలిపారు. అతని వద్ద ఎటువంటి పత్రాలు లేవని గత 15 సంవత్సరాలుగా వేరే రైతు సాగు చేసుకుంటూ ఆ పొలానికి సంబంధించిన పాస్ పుస్తకాలను అతని పేరు మీదే ఉన్నాయన్నారు. ఈ నివేదికను ఉన్నతాధికారులకు పంపుతామని తెలిపారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు, రెవెన్యూ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఉన్నత పాఠశాలలో ఎంఇఒ తనిఖీ

ప్రజాశక్తి-ఉదయగిరి

మండలంలోని గండిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఎంఇఒ షేక్ మస్తాన్ వలీ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన 10వ తరగతి విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు నైపుణ్యాలను పరిశీలించారు. 10వ తరగతి విద్యార్థులు 2023 మార్చిలో జరగబోయే పబ్లిక్ పరీక్షలను దృష్టిలో ఉంచుకొని ఇప్పటి నుంచే బాగా చదవాలని చదివింది ఒకటికి రెండుసార్లు మననం చేసుకోవాలన్నారు. ఇంతకుముందు 10వ తరగతి పరీక్షలకు 11 పేపర్లు ఉండేవని కానీ ఈ సంవత్సరం నుండి 6 పేపర్లతో మాత్రమే పరీక్ష జరుగుతుందని తెలిపారు. పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించే విధంగా చూడాలని ఆయన సూచించారు. అంతేకాకుండా ఈ విద్యా సంవత్సరం నుంచి 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు అందిస్తున్నట్లు, ఈ ట్యాబ్‌లను ఉపయోగించుకొని విద్యార్థులు తమ

విద్యార్థులతో మాట్లాడుతున్న ఎంఇఒ మస్తాన్‌వలీ

పఠన, అభ్యసన, సాంకేతిక సామర్థ్యాలు నైపుణ్యాలను మెరుగుపరుచుకునేందుకు ఉపయోగపడతాయని తెలియజేశారు. విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. అనంతరం ఎపిఆర్‌ఎస్ గండిపాలెంలో రెండవ రోజు జరిగే ఎస్‌ఎఎల్‌టి ట్రైనింగ్‌ను పరిశీలించారు. కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ అఖిల్, కావ్య పాల్గొని తగు సూచనలు సలహాలతో శిక్షణ కల్పించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న గడపగడపకు మన ప్రభుత్వం

ప్రజాశక్తి-మర్రిపాడు

మండలంలోని బ్రాహ్మణపల్లిలో మంగళవారం రెండోరోజూ గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎంఎల్‌ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి నిర్వహించారు. ఆయన ప్రతి ఇంటికి వెళ్లి లబ్ధిదారులకు కరపత్రాలను అందజేసి, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అందజేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ తెలుసుకున్నారు. రాష్ట్రంలో సంక్షేమ పాలన నడుస్తుందని, ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రజలకు అన్ని విధాల సంక్షేమ పథకాలను అందిస్తున్నారన్నారు. సంక్షేమ పథకాల కోసం ప్రభుత్వం వేల కోట్ల రూపాయలను ఖర్చు చేస్తుందన్నారు. ఆయన ఇంటింటికి వెళ్లి మూడేళ్లలో ప్రభుత్వం అందించిన ప్రయోజనాలను వివరించారు. స్థానిక సమస్యలను అడిగి తెలుసుకుని సాంకేతిక లోపాలను పరిష్కరించి అర్హులందరికీ లబ్ధి చేకూరేలా చర్యలు చేపడతామని ప్రజలకు హామీనిచ్చారు.

మాట్లాడుతున్న ఎంఎల్‌ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి

సచివాల పరిధిలో రూ.20 లక్షలతో అవసరమైన పనులను మొదలుపెట్టి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూస్తామన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ సుబ్బిరెడ్డి, మాజీ కన్వీనర్ శ్రీనివాసులునాయుడు, కోనంకి శ్రీనివాసులు నాయుడు, సర్పంచులు రామ్మోహన్, హరితేజ, నారాయణరెడ్డి, మల్లవరపు మోహన్ రెడ్డి, ఎంపిటిసిలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తప్పిన ప్రమాదం

ప్రజాశక్తి-మర్రిపాడు

మండలంలోని నెర్ధనంపాడు వద్ద ఆర్‌టిసి బస్సుకు పెనుప్రమాదం తప్పింది. ఉదయగిరి డిపోకు చెందిన బస్సు నెల్లూరు నుండి ఉదయగిరికి వెళ్తుండగా బ్రేక్‌లు ఫెయిల్ కావడంతో అదుపు తప్పి రోడ్డు మార్జిన్‌లో ఉన్న చెట్టును ఢీ కొట్టింది. ప్రమాద సమయంలో బస్సులో 30మంది ప్రయాణికులు ఉండగా కొందరికి స్వల్ప గాయాలు కాగా మిగిలిన వారు సురక్షితంగా బయటపడ్డారు.

విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి-దగదర్తి

బాల బాలికలకు లైంగిక వేధింపులపై అవగాహన కార్యక్రమాన్ని దగదర్తి జిల్లా ఉన్నత పాఠశాలలో ప్రత్యేక అధికారి వెంకటయ్య మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో ఏదో ఒక మూల బాలికలపై దాడులు చేస్తున్న విషయం మనం చూస్తూనే ఉన్నామని, వాటిని ఎదుర్కోవాలంటే ముందు ధైర్యం అవసరమని తెలిపారు. ఎంతటి వాడినైనా లెక్కచేయకుండా ఎదిరించాలని సూచించారు. అప్పుడే లైంగిక వేధింపులు పాల్పడాలంటే భయపడతారని తెలియజేశారు. కార్యక్రమంలో ఎంఇఒ భాస్కరరావు, ప్రధాన ఉపాధ్యాయులు, విద్యార్థినులు, తదితరులు పాల్గొన్నారు.

తూముకు మరమ్మతులు చేయాలి : వైసిపి

ప్రజాశక్తి-సీతారామపురం

మండలంలోని స్వామి చెరువు తూముకు తక్షణమే మరమ్మతులు చేపట్టాలని రాష్ట్ర బిసి (భట్రాజు)కార్పొరేషన్ డైరెక్టర్, వైసిపి రాష్ట్ర పంచాయతీ రాజ్ వింగ్ కార్యదర్శి పి.సి.అల్లూరురాజు అధికారులను డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మంగళవారం సీతారామపురంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఇటీవల కాలంలో ఆయకట్టుగల చెరువుల మరమ్మతుల కోసం ప్రభుత్వం విడుదల చేసిన ఎఫ్‌డిఆర్ నిధులను సక్రమంగా వినియోగించి ఉంటే ప్రస్తుతం కురిసిన వర్షాలకు చెరువుల తూములు లీకై నీరు వృథాగా పోయే పరిస్థితి ఉండేదికాదన్నారు. అధికారులు

కాంట్రాక్టర్లు కుమ్మక్కై తూ.తూ. మంత్రంగా ఎఫ్‌డిఆర్ పనులను చేపట్టి కోట్లాది రూపాయలను దోచుకున్నారని ఆరోపించారు. అందు ఫలితమే నేడు స్వామి చెరువు తూము లీకేజీ అయి నీరు వృథాగా పోతుందన్నారు. ఇటీవల కురిసిన వర్షానికి చెరువులకు, కుంటలకు నీరు పుష్కలంగా చేరుతున్నప్పటికీ తూము లీకేజీతో నీరు వృథాగా పోతుంటే రైతుల ఆవేదన చెప్పుకోలేనిదన్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ ఉన్నతాధికారులు స్పందించి చెరువు తూము లీకేజీని అరికట్టాలన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి నేలటూరి అబ్రహం, రైతులు పాల్గొన్నారు.

పుస్తకాలు పంపిణీ

ప్రజాశక్తి-అల్లూరు

స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో మంగళవారం ఎంపిడిఒ శ్రీదేవి పంచాయతీ కార్యదర్శులకు అక్షర చైతన్యం-2 నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో నిరక్షరాశులుగా గుర్తింపబడ్డ వారికి వాలంటీర్ల ద్వారా విద్యా బోధన చేస్తున్నట్లు వివరించారు. అందులో భాగంగా నూరుశాతం హాజరు ఉండాలని తెలియజేశారు. ఇందుపూరు, పురిణి, గ్రద్ద గుంట, బట్ర కాగోలు పంచాయతీ కార్యదర్శులకు నోటు పుస్తకాలు అందించామన్నారు.

ప్రతిఒక్కరూ శుభ్రత పాటించాలి

ప్రజాశక్తి-అల్లూరు

ప్రతిఒక్కరూ శుభ్రత పాటించినట్లయితే వ్యాధులను పూర్తిగా నిర్మూలించవచ్చని పంచాయతీ కార్యదర్శి వరప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం అల్లూరు నగర పంచాయతీ పరిధి రాయజీ వీధి, కచేరివీధి, గాంధీకాలనీలో పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాచి చల్లార్చిన నీటిని సేవించాలని కోరారు. ముఖ్యంగా దోమలు కుట్టకుండా చూసుకోవాలన్నారు. ప్రధానంగా దోమతెరలను వినియోగించుకోవాలని తెలియజేశారు. అలాగే తడి, పొడి చెత్తను వేరు చేసి ఎరువుగా మలచుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్ ఉమా, తదితరులున్నారు.

తుపానుతో రైతులకు తీవ్ర నష్టం

అల్లూరులో..

తుపానుతో రైతులకు తీవ్ర నష్టం

ప్రజాశక్తి-అల్లూరు : మాండూస్ తుపాను ప్రభావంతో రైతులు తీవ్రంగా నష్టపోయారని కావలి ఎంఎల్‌ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆయన అధికారులతో కలసి మండలంలోని వుడ్‌హౌస్‌పేట సమీపంలో ఉన్న స్వాంపు కాలువను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాంపు కాలువ నేరుగా చిప్పలేరులో కలుస్తుందని కాగా ఇక్కడ బ్రిడ్జి కిందకి ఉన్న కారణంగా గుర్రపు డెక్క అడ్డుపడుతుందని తెలిపారు. తద్వారా నీరు వెళ్లే మార్గం లేక పొలాలు నీట మునుగుతున్నాయని వాపోయారు. నూతనంగా బ్రిడ్జీని ఏర్పాటు చేయాలని అధికారులకు విన్నవించారు. నియోజకవర్గంలో అల్లూరు, దగదర్తి, బోగోలు, కావలి రూరల్ మండలాల్లో అధికంగా పంట నష్టం జరిగిందని తెలియజేశారు. భారీ వర్షాలకు పొలం గట్లు కూడా కనిపించడంలేదని ఈ కారణంగా రైతులు అల్లాడిపోతున్నారన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పంట నష్టంపై అంచనా వేసి నివేదిక సమర్పించాలని అధికారులను కోరినట్లు వివరించారు. మండలంలోని సుమారు 4 వేల హెక్టార్లు పంట నష్టం వాటిల్లితే అధికారులు కేవలం 750 హెక్టార్లు అని తెలపడం సరైన పద్ధతి కాదన్నారు. సిఎం ప్రత్యేకంగా అధికారులతో కెనాల్సును ఆధునికరించేందుకు ఎస్టిమేషన్ వేయాలని కోరినా ఇంతవరకు అధికారులు ఆచరణలో పెట్టలేదని ఆగ్రహం వ్యక్త పరిచారు. గతంలో వరదలు కారణంగా జిల్లా కలెక్టర్ స్వయంగా వచ్చి పరిశీలించి వెళ్లారని వాహనాలు వెళ్లేందుకు తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొన్నారని గుర్తు చేశారు. ఈ రైతుల సమస్యలన్నిటిని త్వరలో కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్తానన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ చెంచయ్య, మండల వైసిపి ప్రధాన కార్యదర్శి సామంతుల సురేష్ రెడ్డి, పలువురు రైతులు ఉన్నారు.

ఆత్మకూరులో...

తుపాను ఎదుర్కొనేందుకు ఏర్పాట్లు

ప్రజాశక్తి-ఆత్మకూరుఅర్బన్ : మాండూస్ తుపాన్ కారణంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎదుర్కొనేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని, తుపాన్ వల్ల ఎలాంటి నష్టం జరగలేదని తహశీల్దార్ లక్ష్మీనరసింహ తెలిపారు. కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలో మాండూస్ తుపాన్ విజృంభిస్తున్న నేపథ్యంలో గ్రామాలలో నిత్యం విఆర్‌ఒలు పర్యవేక్షణ చేయిస్తూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని ఏర్పాట్లు చేశామని రేషన్ బియ్యం సిద్ధం చేశామని తెలిపారు. ఈ మాండూస్ తుఫాన్ వల్ల ఎలాంటి ప్రమాదం జరగకుండా ఉండటంతో రెవెన్యూ సిబ్బంది ఊపిరి పీల్చుకుందామన్నారు. ఆయనవెంట డిప్యూటీ తహశీల్దార్ రాజేష్ ఉన్నారు.

సీతారామపురంలో...

దెబ్బతిన్న పొలాల వివరాలు తెలపాలి

ప్రజాశక్తి-సీతారామపురం : ఇటీవల మాండూస్ తుపాన్ కారణంగా దెబ్బతిన్న పొలాలను గుర్తించి వివరాలు తెలపాలని మండల వ్యవసాయ అధికారి పి.పిన్నారెడ్డి విఎఎలకు సూచించారు. మంగళవారం మండలంలోని మారంరెడ్డిపల్లి రైతు భరోసా కేంద్రం పరిధిలోని దెబ్బతిన్న వరి పొలాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుతం కోత దశలో ఉన్న వరిపైరు వర్షాలకు పడిపోయినట్లు గుర్తించామని రైతు భరోసా కేంద్రంలో విఎఎలు విఆర్‌ఒలతో సమన్వయం చేసుకొని పంట నష్టాన్ని నమోదు చేయాలన్నారు. 33 శాతం కంటే ఎక్కువ పంట నష్టం జరిగితే పంట నష్టం వచ్చేందుకు అవకాశం ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఎఇఒ నారాయణ, విఎఎలు లక్ష్మీనారాయణ, వెంకటేశ్వర్లు, రైతులు పాల్గొన్నారు.

బాధిత రైతులకు ఆర్థికసాయం అందించాలి

ప్రజాశక్తి - ఆత్మకూరు అర్బన్ : మాండూస్ తుపాను కారణంగా నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ఆర్థికసాయం అందించాలని జనసేన ఆత్మకూరు నియోజక వర్గ ఇన్‌ఛార్జి నలిశెట్టి శ్రీధర్ పేర్కొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారీ వర్షాలకు ఆత్మకూరు నియోజకవర్గంలో రైతాంగం తీవ్ర నష్టానికి గురైందని తెలిపారు. ముఖ్యంగా ఆత్మకూరు నియోజకవర్గంలో పత్తి, మిరప, వేరుశనగ, పొగాకు, మినుము తదితర పంటలకు తీవ్ర నష్టం వాటిల్లిందన్నారు. ఒకవైపు గిట్టుబాటు ధరలు, ప్రభుత్వ సహాయ సహకారాలు అందక అల్లాడిపోతున్న రైతాంగానికి మాండూస్ తుపాన్ మరొకసారి దెబ్బతీసిందని తెలియజేశారు. ఆత్మకూరు నియోజకవర్గంలో వేలాది ఎకరాల్లో పంటలకు తీవ్ర నష్టం వాటిల్లిందన్నారు. ఇంత జరుగుతున్నా అధికార పార్టీ నాయకులు పర్యటించి రైతులకు ధైర్యం చెప్పరని విమర్శించారు. ఈ సీజన్లో ధాన్యం అమ్ముకోవడానికి రైతులు అగచాట్లు పడుతున్నారు. తేమశాతం పేరుతో రైతులను ఇబ్బందులు పాల్చేస్తున్నారు. ఆత్మకూరు నియోజకవర్గంలో తుపాను కారణంగా దెబ్బతిన్న రైతాంగాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని జనసేన తరపున ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు.

రైతులకు నష్ట పరిహారం అందించాలి

బిట్రగుంటలో...

ప్రజాశక్తి-బిట్రగుంట : మాండూస్ తుపాను వర్షాలకు కారణంగా బోగోలు మండలంలోని కోవూరు పల్లి, తెల్లగుంట, ఉమామహేశ్వరపురం, కడనూతల, బంగారుపాలెం, ఎస్ వి పాలెం, బిట్రగుంట, నాగులవరం, కప్పరాళ్లతిప్ప గ్రామాలకు చెందిన రైతులు తీవ్రంగా నష్టపోయామని మంగళవారం వారి పొలాల వద్ద రైతులు ఆందోళన చేపట్టారు. మూసుకుపోయిన తూములు, కాలువలు, గుర్రపుటేరు కారణంగా ప్రతిసారి వరదలకు నష్టపోతున్నామని సంబంధిత అధికారులు వెంటనే స్పందించి తూముల వద్ద పేరుకుపోయిన గుర్రపుటేరు తొలగించాలన్నారు. ప్రభుత్వం రైతులకు విత్తనాలను సబ్సిడీలో అందించాలని డిమాండ్ చేశారు.

పాడి రైతులకు నష్టపరిహారం

ప్రజాశక్తి-బిట్రగుంట : మాండూస్ తుపాను వర్షాలకు కారణంగా మండలంలో నష్టపోయిన పాడి రైతుల నష్టపరిహారం ప్రభుత్వం త్వరలో అందిస్తుందని వెటర్నరీ జెడి మహేశ్వరుడు అన్నారు. బోగోలు మేజర్ పంచాయతీలోని ఆర్‌బికె కేంద్రంలో మంగళవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తుపానులో కారణంగా మూగజీవాలకు వ్యాధులు సోకే ప్రమాదం ఎంతైనా ఉందని, సర్వే నిర్వహించి మూగ జీవాలు నష్టపోకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. 30 పశువులు, ఆరు గొర్రెలు మృతి చెందినట్లు తెలిసిందని వాటికి త్వరలో నష్టపరిహారం అందించేలా చర్యలు తీసుకుంటామన్నారు.

నష్టపోయిన రైతులు ప్రభుత్వం ఆసరా

ప్రజాశక్తి-బిట్రగుంట : మాండూస్ తుపాను కారణంగా నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ఆదుకుంటుందని కావలి ఎంఎల్‌ఎ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని నాగులవరం పంచాయతీలో జరుగుతున్న గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మంగళవారం ఆయన పాల్గొని గ్రామంలో గడపగడపకు తిరుగుతూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం రైతుల కోసం పేద, మధ్యతరగతి కుటుంబాల కోసం పనిచేస్తుందని తెలిపారు. పేద వారి కోసం సంక్షేమ పథకాలను తీసుకువచ్చి అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలందేలా ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. మండలంలో మాండూస్ తుపాను కారణంగా రైతుల సమస్యలపై సంబంధిత అధికారులతో చర్చించి చర్యలు తీసుకుంటున్నామన్నారు. నాగులవరం గ్రామంలో ప్రతి కుటుంబం వారు సంక్షేమ పథకాలపై ఆనందం వ్యక్తం చేశారని, ప్రతి నెలా వృద్ధులకు రూ.2500 పెన్షన్‌ను జనవరి నుండి రూ.2,750 ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో తహశీల్దార్ లక్ష్మీనారాయణ, ఎంపిడిఒ గోవిందరావు, ఎస్ఐ చిన్న బలరామయ్య, వైసిపి మండల కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు, ఎంపిటిసి ఎకె సుందరరాజు, గ్రామ సర్పంచ్ రామారావు, నాయకులు మల్లారెడ్డి, అన్ని శాఖల అధికారులు, నాయకులు, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.